నవభారత నిర్మాత అంబేడ్కర్‌కు నివాళి

నవభారత నిర్మాత, రాజ్యాంగ కర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లో ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పలు గ్రామాల్లో రక్తదాన శిబిరాలు, ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

- సాక్షి, నెట్‌వర్క్



కొండమల్లేపల్లి : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు



మిర్యాలగూడ : దామరచర్లలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాయకులు



దేవరకొండ : అంబేడ్కర్ జయంతి సందర్భంగా వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



మిర్యాలగూడ : దామరచర్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ : జయంతి సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



దేవరకొండ : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



మిర్యాలగూడ : సబ్ కలెక్టర్ కార్యాలయంలో..



చింతపల్లిలో..



మిర్యాలగూడ : అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



అడవిదేవులపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



మిర్యాలగూడ టౌన్ : బీజేపీ ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ టౌన్ : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ టౌన్ : ముత్తిరెడ్డికుంటలో..



మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ డిపోలో..

హాలియా : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ టౌన్ : నివాళులర్పిస్తున్న స్కైలాబ్‌నాయక్, తదితరులు

మాడుగులపల్లి : తోపుచర్లలో..



తిరుమలగిరి : తహసీల్దార్ కార్యాలయంలో..



వేములపల్లి : ఎరుకులగుట్టలో..



హాలియా : కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



హాలియా : కొట్టాలలో..



హాలియా : గిరిజన సంఘం ఆధ్వర్యంలో..



పెద్దవూర : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..



పెద్దవూర : నివాళులర్పిస్తున్న నాయకులు



హాలియా : మాలమహానాడు ఆధ్వర్యంలో..



గుర్రంపోడు : పాల్వాయిలో..



దేవరకొండలో..



త్రిపురారంలో..



దేవరకొండ : బీజేపీ ఆధ్వర్యంలో..



పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో..



మిర్యాలగూడ : ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

నిడమనూరు : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..



తిరుమలగిరి : ఎంపీడీఓ కార్యాలయంలో..

డిండి ఎంపీడీఓ కార్యాలయంలో..

క్లుప్తంగా

శివాలయం అభివృద్ధికి రూ.50వేలు విరాళం



దాత పిల్లి తిరుపతయ్యను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ ముత్యాలు

హాలియా : పట్టణంలోని శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాత తిరుపతయ్య, చంద్రకళ దంపతులు రూ.50,116 వేల విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చెరుపల్లి ముత్యాలు దాత తిరుపతయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు బందిలి పెద్ద సైదులు, తేలపోలు శేఖర్, యాద సతీష్‌కుమార్, గాయకవాడ శ్రీమన్నారాయణ, గడ్డం మహేష్, ఏడుకొండలు ఉన్నారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



రేవంత్‌రెడ్డి, బాలునాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

దేవరకొండ : ఎస్సీ వర్గీకరణ జీఓ జారీ చేసినందుకు కృతజ్ఞతగా సోమవారం పట్టణంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర కృష్ణ,ప్రభు, మురళీకృష్ణ, ఎల్లేష్, శివ, ప్రదీపతదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి



మిర్యాలగూడ టౌన్ : పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న టీచర్లు

మిర్యాలగూడ టౌన్ : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహ్మద్ నజీమాబేగం అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అలాగే ఇస్లాంపుర సెక్టార్ పరిధిలోని నేహ్రూనగర్, ఈదులగూడెం, విద్యానగర్, సుభాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఏఏ ఆహారం తీసుకోవాలనే అంశంపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ రమణ, అంగన్‌వాడీ టీచర్లు ఎల్లమ్మ, భారతీ, సైదమ్మ, అంగన్‌వాడీ హెల్పర్లు రమణ, ఎల్లమ్మ, రాధ, కవితతో పాటు గర్భిణీలు, బాలింతలు తదితరులున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

దేవరకొండ : అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ అగ్నిమాపక శాఖ అధికారి రామలింగం అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందిని స్మరిస్తూ ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగుల్‌మీరా, లింగయ్య, నరేష్, రవి, పరబ్రహ్మం, నవీన్‌కుమార్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని వద్దిపట్లలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వద్దిపట్లలో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

రాజీవ్ యువ వికాసానికి భారీగా దరఖాస్తులు

నిడమనూరు : రాజీవ్ యువ వికాసానికి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. నిడమనూరు మండలంలో మొత్తం1109 దరఖాస్తులు రాగా, చివరి రోజు 447 దరఖాస్తులు వచ్చినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమేష్ తెలిపారు. ప్రత్యేక కౌంటరు ద్వారా నిడమనూరు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. వ్యవసాయ, వ్యవసాయేతర, పాడి గెదేలు, వ్యవసాయ సంబంధిత, వ్యాపార సంస్థల ఏర్పాటుకు యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శశాంక పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

పెద్దవూర : వరంగల్‌లో ఈ నెల 27న బీఆర్ఎస్ తలపెట్టిన రజతోత్సవ సభ పోస్టర్‌ను సోమవారం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నడ్డి లింగయ్య, రమావత్ రవినాయక్, శ్రీకర్‌నాయక్, రావుల శ్రీను, వెంకటయ్య, బుడిగపాక లక్ష్మణ్, కిషన్ నాయక్, ఎల్లయ్య, చంద్రయ్య, పరమేష్, రాకేష్, రాజు, బిచ్చు, వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

ఉత్తమ కరాటే మాస్టర్‌గా శ్రీను



అవార్డు అందుకుంటున్న కరాటే మాస్టర్ శ్రీను

నిడమనూరు : కరాటే శిక్షణలో జాతీయస్థాయిలో ఉత్తమ మాస్టర్ అవార్డుకు నిడమనూరు మండలానికి చెందిన పోతుగంటి శ్రీను ఎంపికయ్యాడు. ఈనెల 13న హైదరాబాద్, కూకట్‌పల్లిలో నిర్వహించిన 6వ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ అవార్డు అందుకున్నట్లు సోమవారం శ్రీను పేర్కొన్నారు. వ్యక్తి భద్రతకు కరాటేకు ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు. పలు పాఠశాలలో, వేసవి శిబిరాల ద్వారా పెద్ద సంఖ్యలో యువతకు కరాటేలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణతో పలువురు విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో పలు పథకాలు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ కరాటే మాస్టర్ గా అవార్డు దక్కడంపై పలువురు శ్రీనును అభినందించారు. అవార్డును ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ టెక్నికల్ డైరెక్టర్ సత్యనారాయణ నుంచి అవార్డు అందుకున్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

పెద్దవూర : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల సర్వ సభ్యసమాశంలో పాల్గొని మాట్లాడారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని, అదే స్ఫూర్తితో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20న పదకొండు కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా వెళ్లి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్‌కే బషీర్, ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రామచంద్రయ్య, ఐకేపీ వీఓఏ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య, దుబ్బ పరమేష్, నాయకులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నిడమనూరు : భూ భారతి పోర్టల్ ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అధికారులు, రైతులు



మిర్యాలగూడ : వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వ్యవసాయాధికారులు, నాయకులు

నిడమనూరు : రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.. సోమవారం నిడమనూరు రైతు వేదిక వద్ద భూభారతి చట్టం అమలులో భాగంగా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రైతులు, అధికారులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి మునికృష్ణయ్య, వ్యవసాయా విస్తరణ అధికారులు క్రాంతి, అనిల్, కాంగ్రెస్ నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాసరెడ్డి, మాజీ సహకార సంఘం చైర్మన్ దయాకర్ రెడ్డి పలువురు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సైదానాయక్, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా, ఏఈఓ రమేష్, గోపి, ఆఫ్రీన్, రమ్య, షఫి, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, రామకృష్ణ, బాలకృష్ణ, బంటు వీటి, శ్రీనివాస్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైనే చెత్తాచెదారం!

కొండమల్లేపల్లి : మండలంలోని దోనియాల, చిన్నఅడిశర్లపల్లి గ్రామాల నుంచి వెళ్తున్న 167వ జాతీయ రహదారికి ఇరువైపులా వ్యాపారస్తులు చెత్తాచెదారం పడేస్తున్నారు. ఈ విషయమై రెండు గ్రామపంచాయతీ ప్రజలు పలుమార్లు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు. మళ్లీ ఎప్పటిలాగే చెత్తాచెదారం పడేస్తుండడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



జాతీయ రహదారిపై పడేసిన చెత్తాచెదారం

వైభవంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు



హాలియా : అయ్యప్పస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హాలియా : అయ్యప్పస్వామి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామికి సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పూజారీల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో అయ్యప్ప నామ స్మరణ చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మల్లయ్య, అనంతయ్య, బీష్మాచారి, రమణారెడ్డి, నర్సిరెడ్డి, తాళ్లపాక బాలకృష్ణ చారి, దుర్గారావు, దుర్గాప్రసాద్, పొదిలి సైదులు, శ్రీను, సుబ్బు, భవాని అమ్మ, నరేష్, ఆంజనేయ స్థానిక పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని శ్రీదుర్గాచంద్రమౌళీశ్వర స్వామి సమేత అయ్యప్ప దేవాలయంలో సోమవారం అయ్యప్ప పడి పూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని 18 మెట్లపై పండ్లు, తమలపాకులు ఉంచి జ్యోతులను వెలిగించి అనంతరం అభిషేకం చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సుమన్ మోహన్‌శర్మ, అంజిరెడ్డి, రవి, శ్రీకాంత్‌రెడ్డి, నరేష్, శ్రావణ్, లచ్చీరాంనాయక్, రవి, చిన్ని పద్మ, జయప్రద, రమాదేవి పాల్గొన్నారు.